ఏప్రిల్ 2, 2017

ఏపీ చరిత్రలో ఇది బ్లాక్ డే!
-వైయస్ జగన్

## పత్రికా ప్రకటన

పార్టీ ఫిరాయించిన నలుగురు ఎమ్మెల్యేలను ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్‌లోకి తీసుకోవటం అనేది రాజ్యాంగానికి, రాష్ట్రానికి జరిగిన ఘోర అవమానమని శ్రీ వైయస్ జగన్ అన్నారు. ఈ రోజు జరిగినది మంత్రిమండలి విస్తరణ కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో బ్లాక్ డే అని ఆయన పేర్కొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 2014 ఎన్నికల్లో ఎన్నికైన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి తెలుగుదేశం పార్టీలోకి చేర్చుకోవటమే దిగాజారుడు చర్య అని, వారిలో నలుగురిని పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించకుండా; డిస్ క్వాలిఫై చేయకుండా మంత్రులుగా ప్రమాణం చేయించటం రాజ్యాంగ ఉల్లంఘనలో బరితెగింపేనని శ్రీ జగన్ అన్నారు. వీరంతా ఎన్నిక అయిన పార్టీ బీ ఫామ్‌ను, యాంటీ డిఫెక్షన్ చట్టాన్ని ఉల్లంఘించినవారేనని ఇలాంటి వారిని ఏకంగా మంత్రులుగా ప్రమాణం చేయించటం మొత్తంగా ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయటమేనని ఆయన అభిప్రాయపడ్డారు. స్పీకరు అండదండలతో ముఖ్యమంత్రే ఈ రాజ్యాంగ ఉల్లంఘన కార్యక్రమాన్ని కర్త కర్మ క్రియ అన్నీ తానై దగ్గర ఉండి చేయిస్తున్నారని చివరికి రాజ్యాంగాధిపతిగా రాష్ట్రంలో ఉండాల్సిన గవర్నరు, దగ్గర ఉండి మరీ ఈ రాజ్యాంగ ఉల్లఘన కార్యక్రమంలో పాల్పంచుకున్నారని... ఈ మొత్తం కార్యక్రమాన్ని ప్రజాస్వామ్యం, రాజ్యాంగం మీద ఏ మాత్రం విశ్వాసం ఉన్న వారైనా సమర్థించగలరా అని శ్రీ జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న పనుల్ని సామాన్యులు, మేధావులు- అంతా గమనించాలని జగన్ అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సినవారంతా ఇలా కలసికట్టుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న నేపథ్యంలో ఈ రాష్ట్రంలో ఎన్నికలకు, ప్రజాస్వామ్యానికి, మంత్రి మండలికి, లా అండ్ ఆర్డర్‌కు అర్థం ఏమిటని జగన్ ప్రశ్నించారు. ఈ చర్యలన్నింటినీ ప్రజలు కలకాలం సహించే ప్రసక్తే ఉండదని, త్వరలో వారి తీర్పు ఇస్తారని జగన్ అభిప్రాయపడ్డారు.